ప్రజాశక్తి
గురువారం 25 మే 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

యర్రగొండపాలెంలో కురుస్తున్న వడగండ్ల వాన

వడగండ్ల వాన

• ఈదురుగాలులతో వర్షం • నేలకొరిగిన చెట్లు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలో బుధవారం సాయంత్రం వడగండ్ల వాన కురిసింది. సుమారు రెండు గంటల పాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో రోడ్లన్నీ వర్షపునీటితో నిండాయి. డ్రైనేజీ కాలువలు పొంగి పొర్లాయి. విద్యుత్ ప్రసారం నిలిచిపోయింది. పొలాల్లో పశువుల కాపర్లు వడగండ్ల దెబ్బకు భయపడి పశువులను చెట్ల కిందకు తోలుకెళ్లారు. రేకుల ఇళ్లపై పెద్ద శబ్దాలు చేస్తూ వడగండ్లు పడ్డాయి.

ఈదురు గాలులు భీభత్సం

పామూరు: పామూరులో ఈదురుగాలులు బుధవారం బీభత్సం సృష్టించాయి. వగ్గంపల్లి నుండి గోపాలపురం వరకు వడగండ్ల వానతో పాటు ఈదురుగాలులు రావడంతో చెట్లు నేలకొరిగాయి. గోపాలపురంలో చెట్లు విరిగి విద్యుత్ వైర్ల మీద పడటంతో విద్యుత్ సరఫరా ఆగిపోయింది. ఇళ్ల ముందున్న రేకులు లేచి కిందపడ్డాయి. విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ తీగపైన ఉన్న చెట్లను తొలగించేందుకు చర్యలు చేపట్టారు.

జిల్లా విభజన వల్ల

ఒరిగిందేమిటి?

గిద్దలూరులో అర్జీలు తీసుకుంటున్న కలెక్టర్ దినేష్‌కుమార్ (ఫైల్)

- అర్జీలు తీసుకునేందుకు కలెక్టర్ గిద్దలూరుకు వెళ్లడమా?
- మంత్రి ఆదిమూలపు సురేష్ పశ్చిమానికే ఎక్కువ పరిమితం
- రెండు ప్రాంతాల మధ్య పాలనా సమన్వయలోపం..అవే అంతరాలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లా విభజన ప్రక్రియ జరిగి ఏడాది దాటింది. కొత్త జిల్లాలు ఏర్పాటయ్యాయి. పాలనా సౌలభ్యం కోసం అంటూ ఏడాది క్రితం సిఎం జగన్ ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం వల్ల కొత్తగా జరిగిందేమీ కనిపించడం లేదు. ఆశించిన ఏ లక్ష్యం ఈ విభజన వల్ల జరగలేదు. రాజకీయ పార్టీలు.. పశ్చిమ ప్రాంత ప్రజానీకం అభిష్టానికి వ్యతిరేకంగా జిల్లా ఏర్పాటు జరిగింది. ఏదైతే పాలనా సౌలభ్యం అనే నినాదంతో జిల్లాల విభజన జరిగిందో ఆ సౌలభ్యం ఇప్పుడు ప్రశ్నార్థకంగానే ఉంది. పశ్చిమ ప్రాంతానికి, తూర్పు ప్రాంతానికి మధ్య పాలనా సౌలభ్యంలోనూ తేడా ఉంది. సమన్వయంలోనూ ఇదే పరిస్థితి. రెండు ప్రాంతాల మధ్య అంతరాలు అదే స్థాయిలో ఉన్నాయి. వెనుకబడిన ప్రాంతంగానే మార్కాపురం డివిజన్ ఉండగా.. తూర్పుప్రాంతం సాగునీరు, తాగునీటి వనరులు సమృద్ధిగా ఉన్న భౌగోళిక ప్రాంతంగానే ఉంది. ప్రత్యేకించి సామాన్యులకు దీని వల్ల ఫలితం లేకుండా పోయింది. అర్జీలు తీసుకుని ఒంగోలు వచ్చే సమస్య వీడలేదు. 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో గిద్దలూరుకు కలెక్టర్ దినేష్‌కుమార్ వెళ్లగా అక్కడ చుట్టుపక్కల మండలాల నుంచి 461 అర్జీలు వచ్చాయి. అక్కడ నుంచి ఒంగోలుకు ఇంత సంఖ్యలో జనం వచ్చి అర్జీలు ఇవ్వడం సాధ్యమవుతుందా? లేకనే రాలేదు. కొద్ది సంఖ్యలో మాత్రమే వస్తున్నారు. జిల్లా పునర్విభజన ఫలితం ఎలా ఉందో గిద్దలూరులో స్పందనే నిదర్శనంగా నిలుస్తోంది. కొత్త జిల్లాల ఏర్పాటు అంటే ఇదేనా? జిల్లా కలెక్టర్ గిద్దలూరుకు వెళ్లి అర్జీలు స్వీకరించడమా? ఇదే ప్రక్రియ ప్రతిసారీ జరుగుతుందా? అనేదీ ఆలోచించాలి. సాధ్యం కాదు. ఎందుకంటే కలెక్టర్ ఒక ప్రాంతానికి వెళ్లి అర్జీలు తీసుకోవడం జరిగేది కాదు. ఆశించడం కూడా తప్పిదమే అవుతుంది. ప్రత్యేకంగా ఏదో సమస్యపై వెళ్లడం వేరుగా ఉంటుంది. జనం పశ్చిమ ప్రాంతం నుంచి ఒంగోలుకు వచ్చే అవసరం తప్పడం లేదు. పైగా వచ్చే అర్జీలు కూడా క్షేత్రస్థాయిలో పరిష్కారం అయ్యేవే చేయడం లేదు. సచివాలయ వ్యవస్థ వచ్చినా అక్కడ మోక్షం కలగడం లేదు. గిద్దలూరు ప్రాంతంలో వచ్చిన అర్జీలను పరిశీలిస్తే ఎక్కువ శాతం ఇంటిస్థలాలు, స్మశానవాటికలు, బీమా, భూ సంబంధిత సమస్యలే ఉన్నాయి. ఇవన్నీ రెవెన్యూ పరిధిలోనివే.. రాజకీయ వైరాలు, పేచీలతోనే ఇవి ఎక్కువగా నిలిచిపోతాయి. పాలకపక్ష నేతలూ ఆటంకాలు కలిగిస్తుంటారు. పశ్చిమాన ఇటీవల రెవెన్యూ అధికారులు, సిబ్బంది క్రమశిక్షణ చర్యలకు గురయ్యారు. కారణం భూ అక్రమాలే.. ఇవన్నీ జనానికి సమస్యలుగా మారాయి. సామాన్యుల భూములు ఆక్రమిస్తారు. పెద్దలకు అనుకూలంగా చేస్తారు. దీంతో సామాన్యుడు తాను సాగు చేసుకునే ▶ 2లో

ఏడీ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

'చేనేత' సమస్యలు పట్టని ప్రభుత్వాలు

- సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.బాలకృష్ణ
- సమస్యలు పరిష్కరించాలని ఏడీ కార్యాలయం వద్ద ధర్నా

5లో ▲

'చెత్త' వాహనాలకు

చెల్లింపులు భారం..!

- ప్రైవేటు ఏజెన్సీకి చెల్లించేందుకు సరిపోని పన్నుల సొమ్ము..
- జనరల్ ఫండ్ నుంచి కూడా ఇస్తున్న పరిస్థితి..
- ఆస్తి పన్నులో కొత్తగా చెత్త పన్ను పేరుతో అదనపు వడ్డింపు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

క్లీన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్) కార్యక్రమంలో భాగంగా రాష్ట్రప్రభుత్వం పురపాలక సంఘాల్లో ప్రతి ఇంటి నుంచీ చెత్త సేకరణే లక్ష్యంగా ఏర్పాటుచేసిన వాహనాల నిర్వహణ మున్సిపాలిటీలకు తలకు మించిన భారంగా మారింది. ప్రజల నుంచి వసూలు చేసిన యూజర్‌ఛార్జీల మొత్తాన్నీ ఈ వాహనాలకే చెల్లిస్తున్నారు. అందరూ చెత్త పన్ను చెల్లించలేక పోవడంతో యూజర్ ఛార్జీలు చాలక కొన్ని మున్సిపాలిటీలు జనరల్ ఫండ్ నుంచి ప్రైవేటు ఏజెన్సీకి చెల్లిస్తున్న పరిస్థితి ఉంది.

బాపట్ల జిల్లాలో చీరాల పురపాలక సంఘం నుంచి ప్రతి నెలా ఒక్కొక్క వాహనానికి రూ.60 వేలు, బాపట్ల పురపాలక సంఘం నుంచి ప్రతి నెలా ఒక్కొక్క వాహనానికి రూ.55 వేలు, ఒంగోలు నగరపాలక సంస్థ నుంచి ఒక్కొక్క వాహనానికి రూ.63 వేలు చొప్పున చెల్లిస్తున్నారు. చీరాలలో ప్రస్తుతం 11 క్లాప్ వాహనాలకు ప్రతి నెలా రూ.6.60 లక్షలు చొప్పున గత రెండేళ్లుగా చెల్లిస్తున్నారు. బాపట్లకు ఏడు క్లాప్ ఆటోలు ఇవ్వగా అందులో ఒకటి ప్రమాదవశాత్తూ.. కాలిపోయింది. ఆరు క్లాప్ వాహనాలు చెత్త సేకరణ పనిలో ఉండగా ఒక్కొక్క వాహనానికి రూ.62 వేలు చొప్పున ప్రతి నెలా రూ.3.72 లక్షలు చెల్లిస్తున్నారు. ఒంగోలు నగరపాలక సంస్థలో మొత్తం 60 క్లాప్ వాహనాలు ఉన్న నేపథ్యంలో ప్రతి నెలా రూ.37.80 లక్షలు చొప్పున ప్రైవేట్ ఏజెన్సీకి చెల్లిస్తున్నారు. కేంద్రం నుంచి వస్తున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులు నేరుగా పురపాలక, నగరపాలక సంస్థలకు ఇచ్చినట్లయితే సదరు వాహనాలు నేరుగా కొనుక్కోవడం జరిగేది. అయితే చెత్త సేకరణ వాహనాల కొనుగోలు అంశం పురపాలక సంఘాలకు ఇవ్వకుండా రాష్ట్రప్రభుత్వమే వీటిని కొనుగోలు చేసి పురపాలక సంఘాలకు పంపింది. వీటి నిర్వహణను ప్రైవేట్ ఏజన్సీకి అప్పజెప్పి డ్రైవర్లను నియమించి ప్రజల నుంచి యూజర్ చార్జీలు వసూలు చేసి నెలవారీ చెల్లింపులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీంతో స్థానిక పురపాలక శాఖ అధికారులు ▶ 2లో

ఆదర్శమూర్తికి అశ్రునివాళి

కీ.శే. కాకుమాను అంజయ్య గారు
ప్రజాశక్తి విలేఖరి, మద్దిపాడు, ప్రకాశం జిల్లా
జననం : 01-05-1959 మరణం: 20-05-2023
ఆదరాభిమానాలను పంచిన అభిమానమూర్తి...ఆప్యాయత అనురాగాలు పంచిన ఆదర్శమూర్తి...
మానవత్వం మూర్తీభవించిన మానవతామూర్తి...మా ఉన్నతికి శ్రమించిన ప్రేమ మూర్తి ....
సమాజ శ్రేయస్సుకోసం తపించిన సమతామూర్తి... మా తండ్రి గారు కీ.శే కాకుమాను అంజయ్య గారి
అకాల మరణం మాకు తీరని లోటు... వారి స్మృతికి చింతిస్తూ... అశ్రునయనాలతో.....
భార్య : కాకుమాను రత్నకుమారి
కుమారులు - కోడళ్లు
మరియు బంధుమిత్రులు..
ఆదరణ కూడిక : ది 25-05-2023 గురువారం
ఉదయం 10 గంటలకు ప్రకాశం జిల్లా, మద్దిపాడు మండలం,
మద్దిపాడు గ్రామంలోని మా స్వగృహం
నందు జరుగునని తెలియజేయడమైనది...

విద్యార్థినికి అభినందనలు

ప్రజాశక్తి- కొత్తపట్నం

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలపరిధిలోని అల్లూరు గ్రామానికి చెందిన షేక్ మైమూన్ 600/580 మార్కులు సాధించి మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. అందులో భాగంగా ఒంగోలు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ చాపల వంశీకష్ణ బుధవారం మైమూన్‌ను సన్మానించారు. రూ.10 వేల నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మైమూన్ తండ్రి షేక్ శ్రీనివాసులు, అల్లూరు గ్రామ పెద్ద తిరుమలశెట్టి శ్రీనివాస్, శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంత కుమారి, జనరల్ అండ్ ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ సానల ధీరజ్ బాబు, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ నాగిడి కుమార్ వర్మ, జనరల్ అండ్ లేపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ సున్నపు విజయ్ కుమార్, దంత వైద్య నిపుణులు డాక్టర్ నందలూరు సరయు , ఫిజియోథెరపి వైద్య నిపుణులు డాక్టర్ పొక్కినగారి ఏడుకొండలు, హాస్పిటల్ మేనేజర్ సుధాకర్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆర్య, పిఆర్ఒ రవి, మాల్యాద్రి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మైమూన్‌ను సన్మానిస్తున్న డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ శాంతకుమారి

28న అభినందన సభ

ప్రజాశక్తి అద్దంకి

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 550 మార్కులు సాధించిన విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ఈనెల 28న అభినందన నిర్వహించి, ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం బాధ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈనెల 26లోపు మార్కు లిస్టు, ఆధార్ కార్డు సంఘ బాధ్యులు పొన్నపల్లి బ్రహ్మనందానికి అందజేయాలని తెలిపారు ఈనెల 28న ఉదయం 9 గంటలకు అద్దంకిలోని కమటేశ్వర స్వామి దేవస్థానంలో విద్యార్థులకు అభినందన సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 9441441148 సెల్ నంబర్‌ను సంప్రదించాలన్నారు. విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'చెత్త' వాహనాలకు చెల్లింపులు భారం.!

(మొదటిపేజీ తరువాయి)

శానిటేషన్ సెక్రటరీలు, వాలంటీర్ల ద్వారా వసూళ్ళ పర్వానికి దిగారు. ఇలా ప్రతి నెలా లక్షల రూపాయల మేర యూజర్ ఛార్జీలు వసూలు చేస్తున్నారు. వసూళ్ల కోసం ఈ పాస్ మిషన్లు కూడా పురపాలక సంఘాలకు ఇచ్చి వాటికి కూడా ప్రతి నెలా అద్దె వసూలు చేస్తున్నారు. పురపాలక సిబ్బంది మాత్రం సదరు ఈ పాస్ మిషన్లు పనిచేయడం లేదని చెబుతూ చేతి రశీదులు ఇస్తూ అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నారు. ఇప్పుడు పురపాలక, నగరపాలక సంస్థలు ప్రతి నెలా ప్రైవేట్ ఏజన్సీకి ఇస్తున్న సొమ్ముతో సదరు క్లాప్ ఆటోలను సొంతంగా కొనుగోలు చేయొచ్చు. ఒక్కొక్క వాహనం రూ.7 లక్షలు ఖరీదు అనుకున్నా ఒంగోలు నగర పాలక సంస్థకు ప్రతి నెల తాము చెల్లిస్తున్న సుమారు రూ.38 లక్షల మొత్తంతో కనీసంగా 5 వాహనాలు సొంతంగా సమకూరేవి. చీరాల పురపాలక సంఘం సదరు సొమ్ముతో ప్రతి నెల ఒక క్లాప్ వాహనం కొనుగోలు చేసే వీలుండేది. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రతి నెలా ప్రజల నుంచి యూజర్ ఛార్జీలు వసూలు చేసి ప్రైవేట్ ఏజన్సీకి చెల్లించడమే పురపాలకుల కర్తవ్యం అన్నట్లుగా ఆదేశాలు ఇస్తున్న నేపథ్యంలో క్రమం తప్పకుండా పురపాలకులు ప్రతి నెల ప్రైవేట్ ఏజన్సీకి చెల్లింపులు చేయాల్సి వస్తుంది. ఒక నెల సదరు మొత్తం పంపడంలో జాప్యం జరిగితే సిఎమ్‌వో నుంచి ఫోన్ వస్తుందని చెబుతున్నారు. ఈ కారణంగా పట్టణాల్లో యూజర్ ఛార్జీలు వసూలు కాకపోయినా సరే జనరల్ ఫండ్ నుంచి సదరు మొత్తాలను చెల్లిస్తున్నారు. దీంతో అభివృద్ధి పనులకు వెచ్చించాల్సిన నిధులు క్లాప్ కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ ఏజెన్సీకి చెల్లించాల్సి వస్తోంది.

కొత్తగా చెత్తపన్ను అదనంగా..

పురపాలక, నగర పాలక సంఘాల్లో యూజర్ ఛార్జీలు సక్రమంగా వసూలు కాకపోవడంతో చెత్త పన్నును కూడా ఆస్తిపన్నుతో పాటు అదనంగా వడ్డించే పనులకు రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పట్టణాల్లో ఉన్న గృహాలు, వ్యాపార సముదాయాలు, బహుళ అంతస్తుల భవనాలను రీసర్వేలో భాగంగా గుర్తిస్తున్నారు. అసెస్‌మెంట్ల వారీగా వాటిని విభజించి అస్తిపన్నుల క్రమబద్ధీకరణలో భాగంగా పన్నులను వేస్తున్నారు. వీటితో పాటు నివాసాలు, వ్యాపార సంస్థలకు ప్రతి ఆరు నెలలకు ఇచ్చే ఆస్తిపన్నుతో పాటు చెత్త పన్ను కూడా కలిపి రశీదులు ఇవ్వనున్నారు. దీని ద్వారా చెత్త పన్నును కూడా గృహ యజమానులు ప్రతి ఆరు నెలలకు చెల్లించి తమ ఇల్లు అద్దెకు ఇచ్చి ఉన్నట్లయితే వారి నుంచి వసూలు చేసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ఇంటి అద్దెలో యూజర్ ఛార్జీ మొత్తం కూడా కలిపి వసూలు చేసుకోవాల్సి ఉంది. ఎలా చూసినా రాష్ట్రప్రభుత్వ అసంబద్ధ విధానం వల్ల ప్రజలు ఖచ్చితంగా చెత్తపన్నును చెల్లించాల్సి ఉంటుంది.

నిత్యావసరాలు అందజేస్తున్న సంస్థ సభ్యులు

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి- కొమరోలు

మండల పరిధిలోని ఎడమకల్లు గ్రామానికి చెందిన పసుపుల గురవయ్య కుటుంభానికి మన స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసరాలు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ నిత్యావసరాలు అందజేయడం సంతోషంగా ఉందన్నాడు. ఈ కార్యక్రమంలో లోక్కు శరత్ బాబు, లోక్కు సుమన్, అనిల్, సంజీవని వద్ధాశ్రమం చైర్మన్ రాజశేఖర్, మన స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షుడు శరత్ బాబు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న టైటాన్ మిత్ర బృందం

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - నిజాంపట్నం

మండల పరిధిలోని బావాజీ పాలెం గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన రావూరి అర్షతున్నిసా, సాధిక కుటుంబ సభ్యులు సర్వం కోల్పోయారు. ఒంటి మీద దుస్తులతో మిగిలాగారు. బాధిత కుటుంబాలకు 1989 టైటాన్స్ బ్యాచ్ మిత్రులు మానవ సేవే మాధవ సేవ లక్ష్యంతో రూ. 10 వేల నగదును అందజేశారు. స్థానిక గ్రామ పెద్దలు షేక్ ఇస్మాయిల్, బాబు సమక్షంలో బాధితులకు నగదు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టైటాన్స్ మిత్రులు ప్రసాదం వాసుదేవ, నర్రా నాగేశ్వరరావు, అబ్దుల్ సలీం, అబ్దుల్ నజీర్, నాయుడు మునీశ్వరరావు, సులేమాన్, మెండు వెంకట రత్నారావు, షేక్ షకీలా, ఆరుంబాక సరళ కుమార్, మోపిదేవి నాగరాజు, పీతా సుబ్బారావు, మల్లికార్జున, సిహెచ్. వర ప్రసాద్ పాల్గొన్నారు.

జిల్లా విభజన వల్ల ఒరిగిందేమిటి?

(మొదటిపేజీ తరువాయి)

అరెకరం కోసం ఎవరో అటకాయిస్తున్నారంటూ కలెక్టర్ వద్దకు అర్జీతో వస్తుంటాడు. క్షేత్రస్థాయిలో ఇదే జరుగుతోంది. ఇపుడు 22ఏ కింద చాలా భూములున్నాయి. వీటిని తొలగించుకునేందుకు తహశీల్దార్ కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం, అక్కడ నుంచీ కలెక్టరేట్‌లోని సెక్షన్లు...డిఆర్ఓ, జేసీ, కలెక్టర్ వరకూ ఫైళ్లు నడవాలి. ఈ ప్రక్రియ సజావుగా దానంతట అదే సాగడం లేదు. అన్ని చోట్లా అధికారులతో ఏదో రూపంలో సమర్పణతోనే ఫైలు కదిలించుకోవాల్సిందే. ఇది అందరికీ సాధ్యం కావడం లేదు. ఇలాంటి సౌలభ్యాలు పాలనా యంత్రాంగం అందుబాటులో ఉంటేనే సాధ్యమవుతుంది. ఇక రాజకీయ సమన్వయం కూడా కనిపించడం లేదు. పాలకపక్షంలోనే ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు రెండు ప్రాంతాల ప్రజాప్రతినిధుల మధ్య అంతరాలను మరింత పెంచాయి. మంత్రి ఆదిమూలపు సురేష్ కూడా పశ్చిమ ప్రాంతానికే పరిమితమయ్యారు. ఒంగోలు రావడం.. సమీక్షలు చేయడం తక్కువగానే ఉంది. ముఖ్యమైన కార్యక్రమాలుంటేనే వస్తున్నారు. ఇక్కడ బాలినేని శ్రీనివాసరెడ్డితో ఉన్న రాజకీయ పరిస్థితి తెలిసిందే. దీంతో ఆయన ఇక్కడకు ఉత్సాహంగా వచ్చే పరిస్థితి లేదు. ఇక పశ్చిమానికి సీనియర్ నేత బాలినేని కూడా వెళ్లడం లేదు. ఇలా రెండు ప్రాంతాల పాలకపక్ష ప్రజాప్రతినిధుల మధ్య కూడా సమన్వయం లేదు. కారణం జిల్లా ఏర్పాటు హేతుబద్ధంగా లేకపోవడమే. ఒంగోలు, మార్కాపురం కేంద్రాలుగా జిల్లాలు జరిగితే బాగుండేదనే అభిప్రాయం ఇప్పటికీ బలంగాఉంది. అందుకే ఈ డిమాండు ఇంకా సజీవంగానే ఉంది. ఇటీవల పశ్చిమాన పర్యటించిన ప్రతిపక్ష నేత చంద్రబాబు ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల ఆకాంక్షలను రాజకీయంగానూ అనుకూలంగా మార్చుకునేందుకు మార్కాపురం జిల్లాను ప్రకటించారు. అధికారంలోకి రాగానే మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేస్తామన్నారు. దీనిపై అక్కడ ప్రజల్లో మంచి స్పందన వచ్చింది. హేతుబద్ధంగా లేని కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల ఏమాత్రం ప్రయోజనం లేదనే అభిప్రాయం ఇప్పటికీ బలంగానే ఉంది.

మినీ మహహానాడుతో కార్యకర్తల్లో ఉత్సాహం

టిడిపి బాపట్ల నియోజక వర్గ బాధ్యుడు వేగేశన నరేంద్ర వర్మ

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత ముఖ్య మంత్రి ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక టిడిపి జిల్లా కార్యక్రమంలో మంగళవారం మినీ మహానాడు నిర్వహించారు. మినీ మహానాడును విజయవంతం చేసి తమకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ టిడిపి బాపట్ల నియోజక వర్గ బాధ్యుడు వేగేశన నరేంద్ర వర్మ కతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశలో నరేంద్ర వర్మ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో తెలుగువారి ఆత్మగౌరవం అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి ఏ రాజకీయ పార్టీకి సాధ్యం కాని రీతిలో 9 నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి ఎన్‌టిఆర్ ప్రభంజనం సృష్టించారని తెలిపారు. బాపట్లలో నిర్వహించిన టిడిపి మినీ మహానాడుతో కార్యకర్తల్లో రెట్టింపు ఉత్సాహం, మరింత జోష్ పెరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో టిడిపి కార్యకర్తలు, నాయకులు ముందుకు సాగాలని ఆయన సూచించారు.

సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి- రేపల్లె

విద్యార్థులు సమాజం పట్ల అవగాహన పెంచు కోవాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎంవి. సుబ్రమణ్యం తెలిపారు. బాలల సమ్మర్ క్యాంపులో భాగంగా జెవివి, యుటిఎఫ్ బాల ,బాలికలకు ఆట,పాట, మాటల పేరుతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. లాల్ బహదూర్ మున్సిపల్ స్కూల్‌లో ఈనెల 22 నుంచి బాల,బాలికల సమ్మర్ క్యాంపులో భాగంగా 4 తరగతి నుంచి 9 వరకు విద్యార్థులకు వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తున్నారు. బాలల సమ్మర్ క్యాంప్‌ను ప్రజ సంఘాలు నాయకులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు సెల్ పోన్లు, ఆటలు,టీవీలకు పరిమితం అవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో బాలల క్యాంపు ద్వారా విద్యార్థులకు ఆరోగ్యం,పెద్దల పట్ల గౌరవం, చదువులో మెళుకువలు ఆట,పాట మాట,సైన్సు,వివిధ మ్యాజిక్స్ నేర్చుకొనేందుకు ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు, జెవివి నాయకులు కే.సాయిప్రసాద్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్.మణిలాల్, యుటిఎఫ్ నాయకులు కె.రాజ భూషణం,రవీంద్ర,సుబ్బారావు గంగరాజు, ఐద్వా నాయకులు కె. అనురాధ,ఎస్ఎఫ్ఐ నాయకుడు వై.నవీన్ తదితరులు సందర్శించారు. **కొల్లూరు :** కొల్లూరు శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఝాన్సీ లక్ష్మి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులు నేర్చుకొను కథలు, స్పోకెన్ ఇంగ్లీష్, చిత్ర లేఖనం, జనరల్ నాలెడ్జ్, సాంస్కృతిక కార్యక్రమాల గురించి ఆరా తీశారు. జ్ఞాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు గ్రంథాలయాల్లో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మంచి జ్ఞానం పొందాలన్నారు. అనంతరం చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విజేతలను అభినందించారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న నాయకులు

పెండింగ్ కేసులను పరిష్కరించాలి : ఎస్‌పి

ప్రజాశక్తి- కంభం రూరల్

గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల పెండింగ్ కేసులను వేగంగా దర్యాప్తు చేసి నిందితులను శిక్షపడేలా చూడాలని ఎస్‌పి మల్లిక గర్గ్ పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. గంజాయి, మాదకద్రవ్యాలు (ఎన్‌డిపిఎస్), ఐటి యాక్టు కేసులపై మార్కాపురం సబ్ డివిజన్‌లోని డిఎస్‌పి, సిఐలతో స్థానిక సర్కిల్ కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల వారీగా నమోదైన గంజాయి, ఐటి యాక్ట్ కేసుల నమోదు, నేరస్తుల అరెస్టు, దర్యాప్తు తీరుతెన్నులపై సమీక్షిం చారు. ఈ

మాట్లాడుతున్న ఎస్‌పి మల్లిక గర్గ్

సందర్భగా ఎస్‌పి మాట్లాడుతూ గంజాయి పెండింగు కేసుల దర్యాప్తు వేగంగా పూర్తి చేసి నిందితులను అరెస్ట్ చేసి, కోర్టులో ఛార్జ్ షీట్లు దాఖలు చేయాలన్నారు. నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఐటి యాక్టు కేసుల దర్యాప్తు, సైబర్ నేరాల కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో మార్కాపురం డిఎస్‌పి వీర రాఘవరెడ్డి, కంభం సిఐ రాజేష్ కుమార్, మార్కాపురం సిఐ భీమా నాయక్, గిద్దలూరు సిఐ ఫిరోజ్, ఐటి కోర్ ఎస్ఐ కె.అజయ్ కుమార్, ఎస్ఐలు నాగ మల్లేశ్వరరావు, వెంకటేశ్వర్లు నాయక్, మాధవరావు, రాజేష్, శ్రీనివాసరావు, శివ నాగరాజు పాల్గొన్నారు.

ఎటిఎంలో చోరీకి యత్నం

పోలీసులకు పట్టుబడిన నిందితుడు

వివరాలు వెల్లడించిన ఎఎస్‌పి శ్రీధర్‌రావు

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

ఎటిఎంలో చోరీకి యత్నించిన ఓ వ్యక్తి పోలీసులకు అడ్డంగా దొరికిపోయినట్లు ఎఎస్‌పి శ్రీధరరావు తెలిపారు. స్థానిక ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎఎస్‌పి వివరాలు వెల్లడించారు. ఎఎస్‌పి కథనం ప్రకారం... ఒంగోలు రాంనగర్-1వలైనుకు చెందిన చింతగుంట శ్రీనివాసరావు చిత్తుకాగితాలు ఏరుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. అయితే మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఒంగోలు భాగ్యనగర్ రెండో లైన్‌లోని డిసిబి వద్ద ఉన్న ఎటిఎంలో చోరీకి యత్నిస్తున్నట్లు ముంబాయిలో బ్యాంకు సెక్యూరిటీ వింగ్ నుంచి పోలీసులు సమాచారం అందింది. దీంతో ఒంగోలు డిఎస్‌పి పర్యవేక్షణలో, వన్‌టౌన్ సిఐ వెంకటేశ్వర్లు

వివరాలు వెల్లడిస్తున్న ఎఎస్‌పి శ్రీధరరావు

ఆధ్వర్యంలో ఎస్ఐ మురళి, క్రైం పార్టీ సిబ్బంది నిమిషాల వ్యవధిలో ఎటిఎం వద్ద చేరుకున్నారు. ఆ సమయంలో శ్రీనివాసరావు ఎటిఎంను పగులకొట్టే పనిలో ఉన్నాడు. పోలీసులు శ్రీనివాసరావు అదుపులోకి తీసుకున్నారు. సకాలంలో స్పందించి నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన పోలీసు సిబ్బందిని ఎస్‌పి అభినందించినట్లు ఎఎస్‌పి తెలిపారు. ఈ సమావేశంలో ఒంగోలు డిఎస్‌పి నారాయణస్వామిరెడ్డి, సిఐ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎటిఎం ల వద్ద పటిష్ట భద్రత : ఎస్‌పి

ఎటిఎంల్లో చోరీ జరగకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్‌పి మల్లికగర్గ్ తెలిపారు. రాత్రిపూట గస్తీ నిర్వహిస్తున్న సిబ్బంది ఎటిఎం సెంటర్ల వద్ద నిశితంగా పరిశీలించాలని సూచించారు. బ్యాంకుల వద్ద తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై బ్యాంకు అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఎటిఎం కేంద్రాల వద్ద ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతున్నా, చోరీకి పాల్పడుతున్నా వెంటనే 112కు డయల్ జిల్లా పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

నాడు-నేడు పనులపై సమీక్ష

ప్రజాశక్తి- కంభం రూరల్

స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో రెండో దశ నాడు- నేడు పనులపై ఉప విద్యాశాఖాధికారి ఎ. చంద్రమౌళీశ్వర్ అధ్యక్షతన వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, సిఆర్‌పిలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాడు- నేడు రెండవ దశ పనులు, పాఠశాలల నిర్మాణ స్థితి, ఖర్చు, నిల్వలపై సమీక్షించారు. అనంతరం చంద్రమౌళీశ్వర్ మాట్లాడుతూ నాడు- నేడు పనుల నాణ్యతలో రాజీ లేకుండా నాణ్యతగా పనులను పూర్తి చేయించాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి. మాల్యాద్రి, ఎల్‌కోట జడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బివి.రామకష్ణ, మండల సమన్వయకర్త చిన్ని. పద్మావతి దేవి, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

శివ రాజేష్‌కు ఉత్తమ పురస్కారం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

అనాథ వద్ధులకు ఆశ్రయం కల్పించి వెంకయ్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా సామాజిక సేవలు అందిస్తున్న ఆశ్రమ అధ్యక్షుడు తన్నీరు శివరాజేష్‌కు ఉత్తమ పురస్కారం లభించింది ఎంవిఆర్ కల్చరల్ అకాడమీ, అనన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ సేవా మూర్తి అవార్డును శివరాజేష్‌కు ప్రదానం చేశారు. కోవిడ్ సమయంలో ఉపాధి లేక వీధిన పడిన అనేక మందికి ఆశ్రయం కల్పించి అన్నదానం చేసిన శివరాజేష్ సామాజిక సేవలను గుర్తించిన అనన్య ఫౌండే షన్, సినీ దర్శకులు జాతీయ అవార్డు గ్రహీత నరసింహ నంది చేతుల మీదుగా శివరాజేష్‌ను సన్మానించి ,

పురస్కారం అందుకుంటున్న శివరాజేష్

బంగారు సరస్వతీ విగ్రహాన్ని అందజేశారు. ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ప్రతినిధి నిర్మల,మక్తల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య,అనన్య, జీవనది ఫౌండేషన్ ప్రతినిధులు నవనీత, లక్ష్మి దుర్గ,లిటిల్ చాంప్ కార్యదర్శి బుచ్చేశ్వరరావు,వైస్ చైర్మన్ బెల్లం మాధవి తదితరులు పాల్గొన్నారు.

ముందుకు సాగని గృహ నిర్మాణాలు

- అలంకార ప్రాయంగా శిలాఫలకం
- ఆందోళనలో లబ్ధిదారులు

ప్రజాశక్తి- సంతమాగులూరు

మండల పరిధిలోని కొప్పరం గ్రామపంచాయతీ పరిధిలోని నెహ్రూనగర్ కాలనీలో జగనన్న కాలనీ లే అవుట్‌లో గృహ నిర్మాణాల కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకంగా అలంకార ప్రాయంగా మారిందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2021 జనవరిలో అప్పటి విద్యుత్ శాఖ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి, వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కష్ణ చైతన్య శంకుస్థాపన చేశారు. కాలనీకి చెందిన 16 ఎస్‌టి కుటుంబాల వారిని లబ్ధిదారులు గుర్తించి స్థలం మంజూరు చేసి గృహ నిర్మాణం చేపట్టేందుకు శంకుస్థాపన చేశారు. ఆసయంలో లబ్ధిదారులకు ఇంటి పట్టాలు కూడా అందజేశారు. ఎస్‌టిలకు ప్రభుత్వమే గృహాలు నిర్మించేందుకు అనుమతి రాలేదని అధికారులు చెబుతున్నారు. గృహ నిర్మాణాలకు శంకుస్థాపన చేసి

అలంకార ప్రాయంగా మారిన శిలాఫలకం

మూడేళ్లే దాటింది. ఇంతవరకూ జగనన్న కాలనీ గహ నిర్మాణాలు చేపట్టకపోవడంతో లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గృహ నిర్మాణాలను నిర్మించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

బాలికపై గ్యాంగ్ రేప్ జరగలేదు : సిఐ

ప్రజాశక్తి- అద్దంకి

మాట్లాడుతున్న సిఐ

అద్దంకి మండల పరిధి లోని బొమ్మనంపాడు గ్రామ శివారు పొలాలలో గ్యాంగ్ రేప్ జరిగినట్లు మీడియాలో వచ్చిన కథనాల్లో వాస్తవం లేదని సిఐ ఎం. రోశయ్య తెలిపారు. అద్దంకి పోలీసు స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిఐ మాట్లాడారు. ముగ్గురు యువకులు అద్దంకి పట్టణంలోని బత్తుల వారిపాలెం, గరటయ్య కాలనీ, రాజీవ్ కాలనీ చెందిన ముగ్గురు బాలికలను వారి ఇష్ట పూర్వకంగానే బైకులపై ఎక్కించుకొని షికార్‌కు వెళ్లినట్లు తెలిపారు. అయితే ఓ బాలిక తన దుస్తులు చించుకొని వచ్చి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో ముగ్గురు యువకులు, మిగిలిన ఇద్దరు బాలికలను పిలిపించి విచారించినట్లు తెలిపారు. విచారణలో వాస్తవాలు వెలుగులోకి వచ్చినట్లు సిఐ తెలిపారు. గ్యాంగ్ రేప్ జరగలేదని తెలిపారు. ఓ బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. బాలికలు అద్దంకి పట్టంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నట్లు సిఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కనిగిరి

ట్రాక్టర్ బోల్తా కొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని విజయగోపాలపురం వద్ద బుధవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... పిసిపల్లి మండలం తలకొండపాడు గ్రామానికి చెందిన ఎన్. మాల్యాద్రి (45) తన ఇంటి నిర్మాణం కోసం ట్రాక్టర్‌లో సిమెంట్ బ్రిక్స్‌ను తీసుకెళు తున్నాడు. ఈ క్రమంలో విజయగోపాలపురం వద్ద ట్రాక్టర్ బోల్తాకొట్టింది. దీంతో మాల్యాద్రి అక్కడికక్కడే మృతి చెందాడు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న బైకు వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి- జరుగుమల్లి

బైకు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఘటనలో ఓవ్యక్తి దురర్మణం చెందాడు, ఈ ఘటన మండల పరిధిలోని చింతలపాలెం వద్ద బుధవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... జరుగుమల్లి గ్రామానికి చెందిన మల్లవరపు శ్రీనివాసులు(44) బైకుపై పొన్నలూరు మండలం శింగరగుంట్ల పాలెంలోని తన అత్తగారి ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో చింతలపాలెం గ్రామం బైకు అదుపు తప్పి స్తంభాన్ని ఢీకొంది. దీంతో శ్రీనివాసులుకు గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతు శ్రీనివాసులు మృతిచెందాడు. రిమ్స్ వైద్యశాల నుంచి వచ్చిన సమాచారం మేరకు జరుగుల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారు, ఆటో ఢీ.. పలువురికి గాయాలు

ప్రజాశక్తి-పిట్టలవానిపాలెం

ఆటో, కారు ఢీకొన్న ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. ఈఘటన ఛందోలు- పిట్టలవాని పాలెం రహదారిలో బుధవారం చోటు చేసుకుంది. ఆటో ,పిట్టలవానిపాలెంకు చెందిన కారు ఢీకొన్నాయి. దీంతో ఆటో నుజ్జునుజ్జు అయ్యింది. ఆటోలో ప్రయాణిస్తున్న వారికి గాయాలయ్యాయి. అదేసమయంలో అటుగా వెళుతున్న టిడిపి నాయకుడు నిజాం, మీరా తదితరులు క్షగాత్రులను ఆటోలో నుంచి బయటకు తీశారు. అనంతరం 108 వాహనంలో క్షతగాత్రులను తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

అద్దంకి నియోజకవర్గంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అద్దంకి నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అద్దంకిలో ఎఐబి పథకం కింద చేపట్టిన తాగునీటి ప్రాజెక్టు నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్టుకు రూ.82 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. అద్దంకి పట్టణ ప్రాంతంలో 12 కిలోమీటర్ల మేర పైపులైన్ నిర్మాణం పూర్తయినప్పటికీ ఇతర పనులు మిగిలాయన్నారు. అన్ని మండ లాలలో తాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అమత్ సరోవర్ కింద మంజూరైన రూ.8 కోట్లతో చెరువులు అభివద్ధి చేయాలన్నారు. పట్టణ శివారు ప్రాంతాల ప్రజలకు తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య కలెక్టర్ దష్టికి తెచ్చారు. ఆ ప్రాంతాలలో తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వాటర్ గ్రిడ్ నిర్మాణానికి స్థలం కేటాయించి పనులు ప్రారంభించాలన్నారు గ్రామీణ ప్రాంత ప్రజల కోసం స్మశాన వాటికలకు భూములు కేటాయించేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఆర్అండ్‌బి రహదారుల విస్తరణ పనులు చేపట్టాలన్నారు. జగనన్న కాలనీలకు ఉపాధి హామీ పథకం కింద అప్రోచ్ రోడ్లను నిర్మించాలన్నారు. నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వచ్చే నెల 12 లోపు పూర్తి చేసేలా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గహ నిర్మాణాలు శరవేగంగా జరిగేలా లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేయాలన్నారు. ఓటిఎస్ పథకం ద్వారా నగదు చెల్లించిన వారికి రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ సిహెచ్.శ్రీధర్, డిఆర్ఒ కె. లక్ష్మీశివజ్యోతి, డ్వామా పీడీ వై.శంకరనాయక్, రాష్ట్ర శాప్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య , మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

కలెక్టరేట్ ఉద్యోగుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీధర్ బుధవారం ప్రారంభించారు.

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

కలెక్టరేట్‌లోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్. శ్రీధర్ బుధవారం తనిఖీ చేశారు.

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఖోఖో క్రీడాకారులకు అభినందనలు

ప్రజాశక్తి - పంగులూరు

విజయనగరంలో ఈనెల 21, 22, 23, తేదీల్లో రాష్ట్రస్థాయి అండర్ -19 బాలుర ఖోఖో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా బాలురు జట్టు రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్టులోని 12 మంది ఖోఖో క్రీడాకారులు పంగులూరులోని మాగుంట సుబ్బరామిరెడ్డి.బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల విద్యార్థులు కావడం విశేషమని ఆ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేకల సీతారామరెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన బాలుర జట్టు, కోచ్ వెంకట్, పీడీ సీతారామిరెడ్డిని ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఒ సైమన్ విక్టర్, స్కూల్ గేమ్స్ అండర్ -19 సెక్రటరీ ఆదినారాయణ ఆంధ్ర ఖోఖో అసోసియేషన్ చైర్మన్ బాచిన చెంచు గరటయ్య, రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ బాచిన కష్ణ చైతన్య, మాగుంట కళాశాల చైర్మన్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలో అత్యంత ప్రతిభ చూపిన కంచర్ల వెంకట్రావు, పొన్నగంటి గోపి, జనమాల విజయ్ కుమార్ వచ్చేనెల 6 నుంచి 10 వరకూ ఢిల్లీలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి అండర్ -19 స్కూల్ గేమ్స్ ఖోఖో పోటీలలో పాల్గొనున్నట్లు మేకల సీతారామిరెడ్డి తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఉమ్మడి ప్రకాశం జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు కె. భాస్కరరావు, బి .కాశీ విశ్వనాథరెడ్డి, ఒంగోలు క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పి. చంద్రశేఖర్ రెడ్డి, బి. రమాదేవి, పీడీ సావిత్రమ్మ , పిఇటి కాశీ విశ్వనాథరెడ్డి, ఆర్. వెంకటేష్, శివనాగిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారుడు శివనాగిరెడ్డి, టీం మేనేజర్ వెంకటేశు,పీడీ సీతారాంరెడ్డి పాల్గొన్నారు.

ద్వితీయ స్థానం సాధించిన ఉమ్మడి ప్రకాశం జిల్లా బాలురు జట్టు

28న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - పంగులూరు

స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా ఒంగోలు కిమ్స్ హాస్పిటల్స్ వారి సహకారంతో ఈనెల 28న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్య శిబిర సమన్వయకర్త తాళ్ళూరి రామాంజనేయులు, కిమ్స్ హాస్పిటల్స్ అద్దంకి ఏరియా పిఆర్ఒ పి.కాలేషావలి బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు.ఈ వైద్య శిబిరంలో సాధారణ వ్యాధులు, ఎముకలు , కీళ్ల వ్యాధులకు, గ్యాస్ ట్రబుల్, కంటి లోపల శుక్లాలు , పొరలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజే యనున్నట్లు తెలిపారు. కంటి లోపల శుక్లాలు , పొరలు ఉన్న వారికి ఆరోగ్యశ్రీ కార్డుల ద్వారా ఒంగోలు కిమ్స్ హాస్పిటల్స్‌లో ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. పంగులూరు, పరిసర గ్రామాల ప్రజలు ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

గుర్తుతెలియని ఇంటర్నేషనల్ నెంబర్ల నుంచి వస్తున్న కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. సైబర్ నేరగాళ్లు, గుర్తు తెలియని ఇంటర్నేషనల్ నంబర్ను నుంచి వస్తున్న కాల్స్ గురించి ప్రజలకు ఎస్‌పి అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు కొత్త మార్గాలలో అమాయకులను మోసం చేస్తున్నారన్నారు. సైబర్ నేరగాళ్ల వాట్సాప్‌ను తమ మోసానికి వారధిగా వాడుకుంటున్నారని తెలిపారు. సైబర్ నేరగాళ్లు కొంత మంది యూజర్లను టార్గెట్ చేసుకొని ఫేక్ కాల్స్ చేస్తున్నారు. ఫోన్ కాల్స్ చేసి వర్క్ ఫ్రమ్ హోం పని ఉందంటూ వినియోగదారులను మోసం చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అంతర్జాతీయ నెంబర్ల నుంచి వచ్చే స్కామ్ కాల్స్ ద్వారా హ్యాకర్స్ యూజర్ల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించేందుకు వివిధ రకాల టెక్నాలజీని ఉపయోగిస్తున్నారన్నారు. ముఖ్యమైన వ్యక్తి కాల్ చేస్తున్నట్లు పదేపదే కాల్ చేస్తుంటారని కాల్ లిఫ్ట్ చేసిన, మిస్సిడ్ కాల్ చూసి తిరిగి అదే నంబర్‌కు కాల్ చేసిన మీతో సంబంధం లేకుండా మీ వ్యక్తిగత డేటా, ఆర్థిక వివరాలు లేదా ఇతర రహస్య సమాచారం సైబర్ నేరగాళ్లుతెలుసుకొనే అవకాశం ఉన్నదన్నారు. ఎవరైనా మోసం చేస్తున్నట్లు అనిపిస్తే వెంటనే సమీపంలోని పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. లేదంటే సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.

దగ్గుబాడు సర్పంచికి పితృవియోగం

ప్రజాశక్తి - కారంచేడు

మండల పరిధిలోని దగ్గుబాడు గ్రామ సర్పంచి గేరా రవీంద్రనాథ్ ఠాగూర్‌కు పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి గేరా కోటేశ్వరరావు (70) మంగళవారం రాత్రి మతి చెందారు. కోటేశ్వరరావు గత కొంతకాలంగా అనారోగ్య కారణంతో వైద్య చికిత్స పొందుతున్నారు. వైసిపి పర్చూరు నియోజక వర్గ మాజీ ఇన్‌ఛార్జి రావి రామనాథం బాబు, ఇంకొల్లు వైసిపి నాయకుడు, మాజీ ఎంపిపి భవనం శ్రీనివాసరెడ్డి తదితరులు కోటేశ్వరరావు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో పర్చూరు మాజీ జడ్‌పిటిసి కొల్లా సుభాష్ బాబు, రాష్ట్ర సంగీతా నత్య అకాడమీ డైరెక్టర్ యద్దనపూడి హరిప్రసాద్, వైసిపి నాయకులు మల్లినీడి జగన్నాథం , భవనం రాజగోపాల్ రెడ్డి, దగ్గుబాటి రామకష్ణ ఉన్నారు. కోటేశ్వరరావు అంత్యక్రియలు బుధవారం సాయంత్రం దగ్గుబాడులో నిర్వహించారు.

కోటేశ్వరరావు (ఫైల్)

నివాళులర్పిస్తున్న రామనాథంబాబు

వెంకటేశ్వరరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - రేపల్లె

రేపల్లె పట్టణంలోని 12వ వార్డుకు చెందిన సిపిఎం మాజీ నాయకుడు ముమ్మలనేని వెంకటేశ్వరరావు మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.రమాదేవి సందర్శించి నివాళ ఉర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం నుంచి వెంకటేశ్వరరావు సిపిఎం తరుపున రాజకీయాల్లోకి ప్రవేశించినట్లు తెలిపారు. ఉద్యమాల్లోనే కాకుండా వ్యక్తిగతంగా కూడా వెంకటేశ్వరరావు మంచి క్రీడాకారుడని తెలిపారు. బ్యాట్మింటన్‌లో రాష్ట్రస్థాయిలో అనేక పథకాలు సాధించినట్లు తెలిపారు. రేపల్లె మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ కొరటాలతో వెంకటేశ్వరరావుకు మంచి సంబంధాలు ఉన్నట్లు తెలిపారు. వెంకటేశ్వరరావు నిత్యం రేపల్లె నియోజకవర్గంలోని సమస్యలను కొరటాల దష్టికి తీసుకెళ్తూ ఉండేవారని తెలిపారు. జూనియర్ కళాశాల ఆవరణలో అప్పట్లో నివాసముంటున్న పేదల గుడిసెలు తొలగిస్తున్న సమయంలో వెంకటేశ్వరరావు బాధితుల పక్షాన నిలబడినట్లు తెలిపారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి.వెంకటరమణారావు, సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్, బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు, మాజీ ఎమ్మెల్యే ఎం. వెంకటసుబ్బయ్య, పలువురు కౌన్సిలర్లు తదితరులు వెంకటేశ్వరరావు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.

నివాళులర్పిస్తున్న కె.రమాదేవి

మున్సిపల్ ఉద్యోగులను మోసగించిన ప్రభుత్వం

- యూనియన్ గౌరవాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు
- మున్సిపల్ కార్మికుల మహాసభలు ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గత నాలుగు సంవత్సరాలుగా మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో బుధవారం ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా 10వ మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాల నుండి మున్సిపల్ ఉద్యోగులు కార్మికులు మోసం చేస్తుందన్నారు. తాను అధికారంలోకి వస్తే సిపిఎస్ రద్దు చేస్తానని, పాత పెన్షన్ ని పునరుద్ధరిస్తానని తెలియజేసిందన్నారు. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తానని ప్రభుత్వం ఉద్యోగులకు 11వ పిఆర్‌సిలో వేతనం పెరుగకపోగా సరెండర్ లీవులు డిఏ బకాయిలు చెల్లించడంలో పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల్ని కార్మికుల్ని మోసం చేసిందన్నారు. తక్షణమే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ పభుత్వం ఆలోచించి ప్రకాశం జిల్లాలో కార్మికుల సమస్యలు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. రాబోయే రోజుల్లో మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై పోరాటం రూపొందించి సమస్యల పరిష్కారం కోసం కార్మికులను ఐక్యం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి రఫీ, సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ రాంబాబు, టి. మహేష్, కె.సామ్రాజ్యం, పోకల కోటేశ్వరరావు, ఎస్కే ఖాదర్‌వలి, కె.సుబ్బరాయుడు, ఇట్టా నాగయ్య, డి.నాగులు, పి.ఏడుకొండలు, పి.కోటేశ్వరరావు, యు.కుమారి, రంపచోటి శ్రీనివాసరావు, బి.సుబ్బారావు, బి.దివ్య, కె.పద్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యూనియన్ గౌరవాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు



చెక్కు అందజేస్తున్న జేసీ శ్రీనివాసులు

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి: జేసీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎంతో కషి చేస్తోందని సంయుక్త కలెక్టర్ కె. శ్రీనివాసులు స్పష్టం చేశారు. "జగనన్న విద్యా దీవెన" పథకంలో భాగంగా విద్యార్థుల తల్లుల ఖాతాలలో నేరుగా డబ్బులు జమ చేస్తున్న సందర్భంగా బుధవారం తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఇందుకు అనుబంధంగా ప్రకాశం భవనంలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో జెసి పాల్గొని జిల్లాలోని విద్యార్థులకు బ్యాంకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో 37,415 మంది విద్యార్థులకు చెందిన 33,794 మంది తల్లుల బ్యాంకు ఖాతాలలో రూ.34.71 కోట్లను జమ చేస్తున్నట్లు వివరించారు. జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ విద్యార్థుల చదువుపై ఇంత పెద్ద స్థాయిలో పెట్టుబడి పెట్టడం అభినందనీయమన్నారు. ఓడా ఛైర్మన్ సింగరాజు మీనాకుమారి మాట్లాడుతూ విద్యా దీవెన పథకంతో పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి అవకాశం కలుగుతోందన్నారు. కోట్ల రూపాయలను వెచ్చించి విద్యార్థుల ఉకోట్ల రూపాయలను వెచ్చించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ముఖ్యమంత్రి బాటలు వేస్తున్నారని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారి లక్ష్మానాయక్, వికలాంగుల సంక్షేమ అధికారి జి.అర్చన, బి.సి. సంక్షేమ అధికారి అంజల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న వ్యకాస నాయకులు

ఉపాధి హామీ పనుల పరిశీలన

ప్రజాశక్తి-కొల్లూరు

మండలంలోని చిలుమూరు, అనంతవరం గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలు పనిచేసే ప్రదేశాన్ని బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం బందం పరిశీలించింది. కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలు మాట్లాడుతూ గత సంవత్సరం మొక్కలు నాటిన డబ్బులు ఇంతవరకు రాలేదన్నారు. కొత్తగా ఈ సంవత్సరం ఫొటో తీసే విధానాన్ని తీసుకురావడం వల్ల చాలా ఇబ్బందిగా ఉందన్నారు. కొన్ని సందర్భాల్లో ఫొటోలు పడకపోతే ఆ రోజు కూలి రాదన్నారు. కనీస సౌకర్యాలైన మంచినీళ్లు అందించేవారు కూడా లేరన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కష్ణమోహన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఉపయోగపడే ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా ప్రయత్నాలు చేస్తోందన్నారు. అందులో భాగంగానే గత సంవత్సరం బడ్జెట్లో రూ.1,62,000 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం కేవలం రూ.68 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని అన్నారు. పని దినాలు వంద రోజుల నుండి 200 రోజులకు పెంచాలని కూలి రూ.272 రూపాయల నుంచి రూ.600కి పెంచాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టి.కష్ణమోహన్, అగస్టీన్, సుబ్బారావు పాల్గొన్నారు.

'చేనేత' సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాలు

- సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.బాలకృష్ణ
- సమస్యలు పరిష్కరించాలని ఏడీ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి-చీరాల

చేనేతలను చిన్నచూపు చూస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ చేనేతల ఆత్మహత్యలకు కారణమవుతున్నాయని, తక్షణమే వారి సమస్యలు పరిష్కరించి.. వస్త్ర నిల్వలన్నింటినీ ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పిల్లలమర్రి బాలకష్ణ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని స్థానిక చీరాల చేనేత ఏడిహెచ్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో బాలకష్ణ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. మాస్టర్ వీవర్ల వద్ద వస్త్ర నిల్వలు పెరిగిపోవడం వల్ల చేనేత కార్మికులకు పని ఇవ్వని పరిస్థితి ఏర్పడిందన్నారు. అర్థాకలితో జీవించాల్సిన దుర్భర పరిస్థితి ఏర్పడిందని, ఈ పరిస్థితి కొనసాగితే మరలా చేనేతల ఆకలి చావులు, ఆత్మహత్యలు పునరావృతమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. నేత వస్త్రాల పేరుతో పెద్ద సంఖ్యలో మిల్లు వస్త్రాలు మార్కెట్లో చలామణి అవుతూ చేనేతను సంక్షోభంలో నెట్టాయన్నారు. ఈ సంక్షోభం నుండి చేనేతలు బయటపడి పరిశ్రమ సజావుగా సాగాలంటే ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని, అందులో మొదటిది వస్త్ర నిలవలు కొనుగోలు చేయడం, నేత ఉత్పత్తి కేంద్రాలను ప్రారంభించి నూలు సబ్సిడీ ధరలకు అందించాలన్నారు. 11 రకాల చేనేత రిజర్వేషన్లు కఠినంగా అమలు చేయాలన్నారు. అతిక్రమించిన వారిపై చట్టబద్ధ చర్యలు తీసుకోవాలని సంతలలో నేత బజారులలో చేనేత పేరుతో చలామణి అవుతున్న మిల్లు బట్టలను గుర్తించి నిలువరించాలన్నారు. చేనేతపై జిఎస్టీ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏడీకి వినతిపత్రం ఇచ్చారు. చేతివత్తుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పి కొండయ్య అధ్యక్షత వహించిన ధర్నా కార్యక్రమంలో జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం నాయకులు శీలం వెంకటేశ్వర్లు, చేనేత కార్మిక సంఘం నాయకులు మేడ వెంకట్రావు, చేనేత కార్మిక సంఘం నాయకులు ఎం సత్యనారాయణ, ఎన్ బాబూరావు, యర్రం రాధా, తులసీరావు, చేనేత మిత్రమండలి నాయకులు సుబ్బారావు, గంజి పురుషోత్తం, సుందర్, బండారు శీను, వంగర గోపి, బోడాటి వీరాంజనేయులు, శివనాడియన్ పాల్గొన్నారు.

విద్యార్థుల ఉన్నతస్థాయే ఉపాధ్యాయుల లక్ష్యం

ప్రజాశక్తి-బేస్తవారిపేట

విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండడమే ఉపాధ్యాయ లక్ష్యమని విశ్రాంత ఉపాధ్యాయులు పలువురు కొనియాడారు. బుధవారం మండలంలోని పిటికాయగుళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 10వ తరగతి విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హాజరైన పలువురు విశ్రాంత ఉపాధ్యాయులు మద్దుల సుబ్బారెడ్డి, కాల్వ శ్రీనివాసులు, ఒ.సత్యనారాయణ, పి శివ ప్రసాదు, పి.అల్లా బకాష్‌ఖాన్ మాట్లాడారు. తాము అప్పట్లో విద్యా ర్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అందించడం వల్ల ప్రస్తుతం ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయిలో మంచిగా ఉన్నారని అభిప్రాయపడ్డారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంకిరెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు సామాజిక సేవలో పాలు పంచుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల అభివద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. మాజీ సర్పంచ్ నర్రా సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామానికి పాఠశాలకు సేవ చేయడం ఎంతో అదష్టంగా భావించాలన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు, అతిథులుగా వచ్చిన స్థానిక భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజర్ ఆసిఫ్ ఆలీ, ఎంపిటిసి మల్లెల శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డిలను ఘనంగా సత్కరించారు. అనంతరం మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు ఇన్వర్టర్‌ను విద్యార్థులు బహూకరించారు.

ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

పోటీతత్వంలో ఆంగ్ల భాష తప్పనిసరి: ఏవో

ప్రజాశక్తి-గిద్దలూరు

ప్రస్తుత పోటీతత్వంలో ప్రతిఒక్కరూ ఆంగ్ల భాష నేర్చుకోవడం తప్పనిసరి అయ్యిందని మండల వ్యవసాయ అధికారి వై.విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. గ్రీన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు బిజ్జం సుధాకర్ రెడ్డి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత ఇంగ్లీష్ గ్రామర్ కోచింగ్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఉచిత గ్రామర్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్, సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ నిర్వాహకులు బొంత మధుసూదన్ రెడ్డి, బిజ్జం చంద్రశేఖర్ రెడ్డి, దుగ్గా రమేష్ రెడ్డి, కత్తెర పల్లె ఓబుల్ రెడ్డి, పి విక్టర్ పాల్, ఓ. వెంకటేశ్వర్లు, పి.భాష, డి శివరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చర్చలకు వచ్చిన నాయకులు, అధికారులు

రామాపురం, కఠారిపాలెం మధ్య
కుదిరిన సయోధ్య

చర్చలకు హాజరైన 103 తీరప్రాంతాల పెద్దలు

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని తీరప్రాంతాల గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఐదు రోజుల నుండి రామాపురం, కఠారిపాలెం గ్రామాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ రెండు గ్రామాల మధ్య గత నాలుగేళ్ల నుండి అడపాదడపా వివాదాలు చెలరేగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఐదు రోజుల క్రితం జరిగిన కొట్లాటలో ఇద్దరు గాయపడ్డారు. అప్పటి నుండి ఈ రెండు గ్రామాల్లో పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశారు. బుధవారం తీరప్రాంతాల్లోని 103 మత్స్యకార గ్రామపెద్దలు, మత్స్యకార కోపరేటివ్ సొసైటి ఛైర్మన్ అనిల్‌కుమార్, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, కరణం వెంకటేష్‌బాబు.. ఇరుగ్రామాల పెద్దలతో చర్చలు జరిపారు. వివాదానికి కారణమైన సమస్యలను క్షుణ్ణంగా చర్చించి, గొడవల వల్ల జరిగే నష్టాలను వివరించారు. రామాపురం నుండి బహిష్కరణకు గురైన 85 కుటుంబాలను తిరిగి ఆ గ్రామంలోనే ఉండే విధంగా సయోధ్య కుదిర్చారు. ముందు జాగ్రత్తగా బాపట్ల డియస్‌పి టి.వెంకటేశులు ఆధ్వర్యంలో ఆరుగురు సిఐలుతో ఎఆర్, స్పెషల్, సివిల్ మొత్తం 350 మంది పోలీసులు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు. రెండు గ్రామాల మధ్య సయోధ్య కుదరడంతో గ్రామాల ప్రజలు, అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నారు.

29న పాండురంగారావు స్థూపావిష్కరణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శ్రీకాకుళ సాయుధ గిరిజన రైతాంగ పోరాట యోధుడు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ టి.పాండురంగారావు (పాండన్న) 9వ వర్ధంతి సందర్భంగా ఈనెల 29న సింగరాయకొండలో కామ్రేడ్ పాండురంగారావు స్థూపావిష్కరణ సభ జరుగుతుందని, ఈ సభను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కె.నాంచార్లు కోరారు. బుధవారం వాల్‌పోస్టల్ ఆవిష్కరణ జరిగింది. విప్లవాభిమానులు కామ్రేడ్ పాండురంగారావు అభిమానులు, విప్లవ సానుభూతిపరులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కె.నాంచర్లు, ఐయఫ్‌టి యు జిల్లా కార్యదర్శి ఆర్.మోహన్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వై.బాబురావు, యునైటెడ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ నాయకులు షేక్.అబ్దుల్ సుభాని, అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు కష్ణయ్య, అల్లు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం అమ్మకం

మర్రిపూడి మండలంలోని పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణం పక్కనే అక్రమంగా మద్యం అమ్ముతున్నారు. మందుబాబులు అక్కడే మద్యం తాగి.. తూగుతున్నారు.

- ప్రజాశక్తి, మర్రిపూడి

టిడిపి మహానాడును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

రాజమండ్రిలో ఈ నెల 27, 28 తేదిల్లో జరుగనున్న టిడిపి మహానాడును జయప్రదం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు. బుధవారం పెద్దదోర్నాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో కలిసి మహానాడు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ రాజమండ్రి మహానాడులో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పలు కీలక తీర్మాణాలు చేయనున్నట్లు తెలిపారు. నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేయనున్నట్లు తెలిపారు. 2024 ఎన్నికలే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జగన్ ప్రభుత్వం చేస్తున్న అరచక పాలనను ఎప్పుటికప్పుడు ప్రజలకు తెలియజేసి రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న మహాసభకు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అంబటి వీరారెడ్డి, భట్టు సుధాకర్‌రెడ్డి, షేక్ మాబు, షేక్ ఇస్మాయిల్, దొడ్డా శేషాద్రి, నాగేంద్రబాబు, జడి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అరుణాచలానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మార్కాపురం డిపో నుండి అరుణాచలానికి ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు మార్కాపురం డిపో మేనేజర్ నరసింహులు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మార్కాపురం డిపో నుండి జూన్ 2వ తేదిన 9 గంటలకు రాత్రి బస్సు బయలుదేరి కాణిపాకం, తిరుపతి, కంచి, అరుణాచలం, పుణ్యక్షేత్రాలకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పౌర్ణమికి అరుణాచలం వెళ్లే భక్తులకు మార్కాపూర్ డిపో వారు రూ.2500తో టికెట్ రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. తిరుగు ప్రయాణంలో గోల్డెన్ టెంపుల్, పుణ్యక్షేత్రాలు కూడా సందర్శించవచ్చని తెలిపారు. మార్కాపురం పరిసర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రిజర్వేషన్ చేయించుదలచుకున్నవారు డిపో ఏఎంటి అధికారి కామేశ్వరి ఫోన్ నెంబర్ 8500652156కి ఫోన్ చేసి రిజర్వేషన్ చేయించుకోగలరని చెప్పారు.

సర్వేను పరిశీలిస్తున్న ఎంపిపి వాకా వెంకటరెడ్డి

పైప్‌లైన్ నిర్మాణం కోసం సర్వే

ప్రజాశక్తి-మర్రిపూడి

పొదిలి చిన్న చెరువు నుండి మండలంలోని గుండ్లసముద్రం, మర్రిపూడి చెరువులకు సాగరు కుడికాలువ నీరు సరఫరా చేసేందుకు పైపులైను నిర్మాణం కోసం మైనర్ ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీరు ఎంఇ రవికుమార్ ఆధ్వర్యంలో బుధవారం సమగ్ర భూసర్వే చేపట్టారు. రూ.28.50 కోట్లతో పైపులైను ఏర్పాటు చేసేందుకు ఎంపిపి వాకా వెంకటరెడ్డి అంచనాలు తయారు చేయించి ఆ ప్రతిపాదనలు సియం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరుకు సంబంధిత ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించి పూర్తిస్థాయిలో అంచనాలు తయారు చేయించాలని అదేశాలు అందాయి. ఈ నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ అధికారులు పొదిలి, మర్రిపూడి మండలాలలో సమగ్ర భూసర్వే చేపట్టారు. పొదిలి చిన్న చెరువు నుండి 400 మీటర్ల దూరంలో ఆర్ & బి రహదారి వరకు అక్కడ నుండి మండలంలోని గుండ్లసముద్రం మీదుగా మర్రిపూడి చెరువు వరకు సుమారు 11 కిలోమీటర్లు దూరం భూగర్భంలో నాలుగు అడుగులు పైపులైను ఏర్పాటు చేసేందుకు సర్వేలు చేపడుతున్నట్లు ఎఇ రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ సర్వేయర్ తారకరామిరెడ్డి, సర్వే టీమ్ పాల్గొన్నారు.

వాలంటీర్ల ద్వారా ప్రజల వద్దకే పాలన

ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థతో పాటు వాలంటీర్ల సేవలతో ప్రజల వద్దకు పరిపాలన తీసుకెళ్లడం జరిగిందని, మొత్తానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికి ఆదర్శం కానుందని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక పొట్టి శ్రీరాములు మున్సిపల్ కౌన్సిల్ హాలులో మున్సిపల్ కమిషనర్ బిఎస్ గిరికుమార్ అధ్యక్షతన 'వాలంటీర్లకు వందనం' కార్యక్రమంలో భాగంగా 6వ వార్డు నుంచి 10వ వార్డు పరిధిలో పనిచేస్తున్న వాలంటీర్ల సత్కార సభలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి పాల్గొని మాట్లాడారు. వివక్ష లేని పాలన చూస్తున్నామన్నారు. గతంలో ఇలా సంక్షేమ పథకాలు అందరికీ అందేవి కావన్నారు. ప్రస్తుత కాలంలో వాలంటీర్లే సర్వే చేసుకుని అర్హత కలిగిన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా పనిచేస్తున్నారన్నారు. వాలంటీర్ల సేవలను కొనియాడారు. వాలంటీర్లు అంకిత భావంతో పనిచేస్తే ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం సేవా మిత్ర, సేవా రత్న, సేవావజ్ర అవార్డులతో వాలంటీర్లను సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, కౌన్సిలర్లు కొత్త క్రిష్ణ, దొడ్డా భాగ్యలక్ష్మి, మొఘల్ సిరాజ్‌తుల్లాబేగ్, ఏలూరి జ్యోతి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, సయ్యద్ ఆబిదా మయూర్ ఖాశిం, పఠాన్ అమీరుల్లాఖాన్, వైసిపి నాయకులు ఎం.ఉత్తమ్‌కుమార్, దారివేముల బాబీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

వివక్షకు తావు లేని పాలన

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వివక్షకు తావులేదని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. మార్కాపురం మున్సిపాలిటీలోని రెండవ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, ఆ వార్డు వైసిపి ఇన్‌చార్జి పివి నాయుడు, వైసిపి నాయకులు రహంతుల్లా, వరప్రసాద్, ఎం.ఉత్తమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హంతకులను శిక్షిస్తారా..రక్షిస్తారా.!

- న్యాయం జరిగేంత వరకు ఆమరణ దీక్ష కొనసాగిస్తాం...
- అచ్యుత ఆదినారాయణ భార్య సుజాత

ప్రజాశక్తి-మార్కాపురం

తన భర్త అచ్యుత ఆదినారాయణ అత్యంత కిరాతకంగా చంపబడ్డారని, హంతకులపై కఠిన చర్యలు తీసుకునేంత వరకు ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తానని సుజాత హెచ్చరించారు. హంతకులను శిక్షిస్తారా.. రక్షిస్తారా.. అని ప్రశ్నించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సుజాత చేపట్టిన దీక్ష బుధవారం నాటికి రెండవ రోజు చేరుకుంది. ఆమెకు మద్దతుగా కుటుంబీకులు దీక్షా శిబిరంలో పాల్గొన్నారు. సంవత్సరాలు గడిచినా తన భర్తను చంపిన కిరాతకులపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదని ఆమె ఆరోపించారు. ఇంతటి దారుణం పగవారికి కూడా జరగకూడదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పెద్దలు, అధికారులు చట్టాన్ని సక్రమంగా అమలు చేయకపోవడంతో తాము పోరాటం చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. దీక్ష ముగియాలంటే తమకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు.

సుజాత ఆరోగ్యాన్ని పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

అచ్యుత ఆదినారాయణను చంపిన హంతకులను శిక్షించాలని కోరుతూ ఆమరణ దీక్ష చేపట్టిన సుజాత ఆరోగ్యం క్షీణిస్తుండటంతో వైద్య బృందం పరీక్షలు నిర్వహించింది. వేసవి కావడంతో ఆరోగ్యం మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరించారు.

నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలి

ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ సూరాపాపిరెడ్డి నగర్ పరిసరాల్లో వాగు పోరంబోకు భూమిని ఆక్రమించి.. దౌర్జన్యాలకు పాల్పడుతున్న బెంజిమెన్, రూబెన్‌లపై నాన్‌బెయిల్‌బుల్ కేసులు నమోదు చేసి.. వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వినర్ పిసి కేశవరావు ఆధ్వర్యంలో ప్రజలు స్థానిక ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో బైటాయించి ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఆక్రమణలకు పాల్పడటమే కాకుండా ప్రజా సంఘాల కార్యకర్తలపై దౌర్జన్యాలకు పాల్పడటం దుర్మార్గమని, వెంటనే కఠినచర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆక్రమణదారులను అరెస్ట్ చేసేవరకు ఇక్కడ నుంచి కదిలేది లేదని బైటాయించారు. ఆర్డీవో అజయ్‌కుమార్‌ను కలిసి ఆక్రమణదారులపై చర్యలు చేపట్టాలని కోరారు. వాగు పోరంబోకు భూమి ఆక్రమణలపై విచారణకు ఆదేశించటం జరిగిందని ఆర్డీవో తెలిపారు. ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు చేయటంతో పాటు కంచెను ఏర్పాటు చేయాలని తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటివారైనా ఉపేక్షించకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎస్‌కె బషీరా, మైమూన్, ప్రసన్న,రమణమ్మ, యు పిచ్చయ్య, మహేంద్ర, ఏడుకొండలు, జి.శ్రీను పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న నాయకులు

దేవాలయ ట్రస్టీతో చైర్మన్

శ్రీపోలేరమ్మ ఆలయ చైర్మన్‌గా కొండయ్య

ప్రజాశక్తి-జరుగుమల్లి

మండలంలోని కామేపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీపోలేరమ్మ దేవస్థానం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్‌గా సూరంపల్లి కొండయ్య, ధర్మకర్తల మండలి సభ్యులుగా చాగంటి కొండయ్య, తక్కెళ్ళపాటి వెంకట్రావు, కొల్లూరి నరశింగరావు, నరాల పద్మ, ఉమ్మడపోలు వెంకాయమ్మ, కుంచాల లక్ష్మీ, కోసూరి నాగమణి, గంగుల పెద నరశింహం ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కార్యవర్గానికి దేవాలయ అర్చకులు శేష వస్త్రాలు బహూకరించారు. ఈ సందర్భంగా పాలక మండలి సబ్యులు బెల్లం సత్యన్నారాయణని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి రావెళ్ళ శివశంకర్ పాల్గొన్నారు.

28న 'ఒయాసిస్'లో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలు, అంజయ్య రోడ్డులోని ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్‌లో ఈ నెల 28న ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత సంతాన సాఫల్యత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ మేనేజర్ సుద్దపల్లి యామిని తెలియజేశారు. ఈ వైద్యశిబిరంలో సంతానలేమి స్పెషలిస్ట్ డాక్టర్ దీపిక బొప్పన ద్వారాఉచిత కన్సల్టేషన్,ఉచిత స్కాన్, ఉచిత ఐయుఐ చేయబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఒంగోలు మరియు పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 7842173132 సెల్ నెంబర్‌ని సంప్రదించాలన్నారు.

గురుకుల పాఠశాలకు ఏడుగురు ఎంపిక

ప్రజాశక్తి-కొండపి

ఏప్రిల్ 23న జరిగిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలలో కొండపి యంపిపి స్కూల్ విద్యార్థులు ఏడుగురు సీట్లు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు దైవ కృప తెలిపారు. ప్రవేశ పరీక్షకు శిక్షణ ఇచ్చి చిన్నారులను గురుకుల పాఠశాలకు ఎంపికయ్యేలా దోహదపడిన ప్రధానోపాధ్యాయులను విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు. ఈ పరీక్షకు 8 మంది విద్యార్థులు హాజరుకాగా ఏడుగురు విద్యార్థులు సీట్లు సాదించారు. ముగ్గురు బాలికలు కొండపికి, ముగ్గురు బాలురు దర్శి, ఒకరు కురిచేడు పాఠశాలకు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శాంతి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-కొండపి

కొండపి శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా బుదవారం నాడు విద్యార్థులకు కుర్చీల ఆటల పోటీలు గ్రంథపాలకుడు కోటేశ్వరరావు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 16 మంది విద్యార్థులు హాజరయ్యారు. వచ్చిన విద్యార్థులకు కుర్చీలాట, పాటలపోటీ నిర్వహించారు. పుస్తకపఠనం, కథలు చెప్పటం, జనరల్ నాలెడ్జ్ మొదలగు కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

కేంద్ర కమిటీ సభ్యులుగా శివయ్య, మహేష్

ప్రజాశక్తి-కనిగిరి

ఈ నెల 22, 23న వైజాగ్‌లో జరిగిన ఎల్‌ఐసి ఏవోఐ ఆరో అఖిలభారత మహాసభల్లో కందుకూరు బ్రాంచ్ నుంచి బెజవాడ శివయ్య, పి మహేష్‌ను యూనియన్ కేంద్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారిని యూనియన్ నెల్లూరు డివిజన్ ఉపాధ్యక్షులు సిఎంకొండయ్య, కనిగిరి యూనియన్ నాయకులు వికె.రావు, పివి నారాయణ, ఎ మధుసూదన్‌రావు, కె అనూక్, ఎం మాల్యాద్రి, పి తిరుపతయ్య, ఎం వెంకటరమణ, వై మాల్యాద్రి అభినందించారు.

త్రిపురాంతకం ఎంపీడీవోగా సాంబశివరావు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

సాంబశివరావు

త్రిపురాంతకం మండలం నూతన ఎంపీడీవోగా సాంబశివరావు బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఆయన సంతమాగులూరు మండల ఎంపీడీవోగా పని చేస్తూ త్రిపురాంతకం మండల ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. సచివాలయాలు సజావుగా నిర్వహించేందుకు సహకరిస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పిస్తానని తెలిపారు.

డ్రైనేజీ నిర్మించాలని ఎంపిడిఓకు వినతి

ప్రజాశక్తి - పంగులూరు

సైడు కాలువలు లేకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు మండల పరిధిలోని కోటపాడు దళిత కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపిడిఒ రమణమూర్తిని బుధవారం కలిసి సైడ్ కాలువలు నిర్మించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ సైడు కాలువలు లేని కారణంగా మురుగునీరంతా ఏడాది పొడవునా తమ ఇంటి ముందున్న రహదారిపై ప్రవహిస్తున్నట్లు తెలిపారు. దీంతో దోమలు వ్యాప్తి చెంది తాము అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. రాత్రి సమయంలో కంటి మీద కునుకే ఉండటం లేదని తెలిపారు. ప్రస్తుతం డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు అయినట్లు తెలిపారు.

కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎంపిడిఒ

తమ కాలనీలో డ్రైనేజీ నిర్మించి తమను ఆదుకోవాలని కోరారు. సుమారు 70 సంవత్సరాల క్రితం తమ కాలనీ ఏర్పడినట్లు తెలిపారు. పోరంబోకు భూమి కావటం వల్ల రోడ్డు ఎక్కువ విస్తీర్ణంలో లేవని తెలిపారు. గతంలో సిమెంట్ రోడ్డు వేసినట్లు తెలిపారు. సైడ్ కాలువలు నిర్మించలేదని దీంతో మురుగునీంతా రోడ్డుపైనే ప్రవహిస్తున్నట్లు తెలిపారు. కాలనీకి చెందిన కొంతమంది డ్రైనేజీ కట్టకుండా అడ్డంకులు సృష్టిస్తున్నట్లు తెలిపారు. మరి కొంతమంది రోడ్డు స్థలాన్ని ఆక్రమించినట్లు తెలిపారు. ఆక్రమణలను తొలగించేందుకు ఆక్రమణదారులు ఒప్పుకోవడం లేదని చెప్పారు. రోడ్డు ఆక్రమణలను తొలగించి డ్రైనేజీ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఎంపిడిఒ రమణమూర్తి పంచాయతీ సెక్రెటరీ విష్ణుని పిలిచి స్థల వివాదంపై పరిశీలన చేసి తహశీల్దారు కార్యాలయంలో నివేదిక అందజేయాలని సూచించారు. అనంతరం దళితులు పంచాయతీ సెక్రెటరీకి వినతిపత్రం అందజేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మద్దిపాడు

గ్రామాల్లోని ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు మనఊరు-మన ఎమ్మెల్యే కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో జగన్న సుపరిపాలన మనఊరు-మన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగేళ్ల వైసిపి పాలనలో చేపట్టిన అభివద్ధిని సమీక్షిస్తూ గ్రామాలవారీగా మిగిలిన ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు మనఊరు-మన ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో చంద్రబాబు నాయుడు హయాంలో మల్లవరం గ్రామ అభివద్ధి, సంక్షేమానికి కేవలం రూ. 4 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టాక గత నాలుగేళ్లలో రూ.26.85కోట్లు అభివద్ధి, సంక్షేమానికి ఖర్చు చేసినట్లు తెలిపారు. అర్హులకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన వాగ్దానాలను 90శాతం అమలు చేపసినట్లు తెలిపారు. గడపగడప



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధాకర్ బాబు

మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజలతో మమేకమై ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 97 వేల గడపలు ఉండగా ఈ పాటికే తాను 67 వేల గడపలను సందర్శించినట్లు తెలిపారు. అనంతరం సేవామిత్ర అవార్డు పొందిన వాలంటీర్లను సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. తొలుత వైసిపి జెండాను అప్పారావు, సర్పంచి సుబ్బారెడ్డి ఆవిష్కరించారు అనంతరం అంబేద్కర్ ,జ్యోతి రావు పూలే ,జగ్‌జీవన్ రావు, అబ్దుల్ కలామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపిపి వాకా అరుణా కోటిరెడ్డి, సర్పంచి నారా సుబ్బారెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ సంస్థ డైరెక్టరు నారా విజయలక్ష్మి శ్రీనివాసరెడ్డి , వైసిపి మండల అధ్యక్షుడు మండల అప్పారావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి కృషి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - పంగులూరు

అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాభివృద్ధికి కృషి చేయాలని ఎంపిడిఒ రమణమూర్తి తెలిపారు. ఎంపిపి తేళ్ల నాగమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జగనన్న విద్యా కానుక విద్యార్థులకు సక్రమంగా

మాట్లాడుతున్న ఎంపిడిఒ

అందేలా చూడాలన్నారు. ఎంపిపి తేళ్ల నాగమ్మ మాట్లాడుతూ మండల పరిషత్ ద్వారా అమలయ్యే అన్ని పథకాలను అర్హులైన ప్రజలకు అందించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేయాలి

పంగులూరు : ప్లాస్టిక్ నిషేధానికి అందరూ కృషి చేయాలని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రమేష్ తెలిపారు. మండల పరిధిలోని ముప్పవరం గ్రామంలో ఉపాధి కూలీలకు ప్లాస్టిక్ నిషేధంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీట్ ఆఫీసర్ రమేష్ మాట్లాడుతూ ఇంధన రక్షణ, జల రక్షణ, ప్లాస్టిక్ నియంత్రణ, వ్యర్థాల నివారణ,ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రధాని మోడీ సందేశాన్ని చదివి కూలీలకు వినిపించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ శ్రీనివాస్, ముప్పవరం గ్రామ సర్పంచి ఆర్. సాంబశివరావు, పంచాయతీ సెక్రెటరీ జానీబేగం ,ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఫీల్డ్‌అసిస్టెంట్ నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కొమరోలు

రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు తెలిపారు. మండల పరిధిలోని రాజుపాలెంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం భవనాలను బుధవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై రైతు భరోసా కేంద్రాల సరఫరా చేయనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ యంత్ర పరికరాలు కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రాష్ట్ర

సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాంబాబు

ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ప్రజలు సచివాలయాల ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రమణమ్మ, జడ్‌పిటిసి సారే వెంకటనాయుడు, గిద్దలూరు జడ్‌పిటిసి మధుసూదన్ రావు, కొండ కాశిరెడ్డి, వైసిపి నాయకులు తోట సురేష్, సచివాలయ సిబ్బంది, వాలంటీరులు, రైతులు పాల్గొన్నారు.

జగనన్న విద్యా దీవెనను..

సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జగనన్న విద్యా దీవెనను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కోరారు. కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో ఎస్‌సి, ఎస్‌సి,బిసి, మైనార్టీ విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన చెక్కులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ జగనన్న విద్యా దీవెన కార్యక్రమం ద్వారా జిల్లాలోని 22,246 మంది విద్యార్థులకు గానూ 19,944 మంది తల్లులకు రూ. 21.88 కోట్లు అందజేసినట్లు తెలిపారు. పేదరికం వల్ల విద్యార్థుల చదువు మధ్యలో ఆగిపోకూడదని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జగనన్న విద్యా దీవెన

చెక్కులు అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్సీ

పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్. శ్రీధర్ ,సాంఘిక సంక్షేమశాఖ డీడీ రాజా దిబోరా ,జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ దస్తగిరి, రేపల్లె సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కట్టా సత్యనారాయణ, చీరాల సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి వై.యువ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఐసెట్ పరీక్షలు

ప్రజాశక్తి వేటపాలెం

సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని టిసిఎస్ ఐయాన్ సెంటర్‌లో నిర్వహించిన ఎపి ఐసెట్ - 2023 పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు కళాశాల సెక్రెటరీ వనమా రామకష్ణారావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎంబిఎ, ఎంసిఎ కోర్సులలో అడ్మిషన్ల కోసం ఎపి ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ - 2023 పరీక్షలు అనంతరం పురంలోని శ్రీ కష్ణ దేవరాయ యునివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. బుధవారం నాటి పరీక్షలకు ఉదయం మొత్తం 240 మంది అభ్యర్థులకు గాను 221 మంది, సాయంత్రం 240 మందికి గాను 220 మంది హాజరైనట్లు తెలిపారు. మొత్తం 480 మందికి గాను 441 మంది హాజరైనట్లు ఆయన తెలిపారు. పరీక్షలకు అర్‌విఎస్‌ఎన్ రవికుమార్ పరిశీలకులుగా వ్యవహరించినట్లు ఆయన తెలిపారు. పరీక్షలు ఆన్‌లైన్‌లో నిర్వహించినట్లు కళాశాల ఇన్‌ఛార్జి అనిల్ కుమార్ తెలిపారు.

భూ సర్వేకు సహకరించాలి

ప్రజాశక్తి- సంతమాగులూరు

భూముల రీసర్వేకు రైతులు సహకరించాలని విఆర్ఓ ఎం. రామబ్రహ్మం తెలిపారు. మండల పరిధిలోని ఏల్చూరు గ్రామంలో ఈ పాటికే భూముల రీసర్వే చేపట్టినట్లు ఆయన తెలిపారు. 639 సర్వే నెంబర్లు గాను ఇప్పటి వరకూ 300 సర్వే నెంబర్లలో గ్రౌండ్ ట్రూతింగ్ అయినట్లు విఆర్ఓ తెలిపారు. ఇంకా 68 ఎకరాలలో రీసర్వే చేయాల్సి ఉందన్నారు. వేసవికాలం నేపథ్యంలో రైతులు రీసర్వేకు పెద్దగా సహకరించడం లేదన్నారు. ఇప్పటికైనా రైతులు తమ భూముల రీ సర్వేలో పాల్గొని సర్వే పూర్తయ్యేందుకు సహకరించాలన్నారు.

సిఐ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎస్‌పి

సిఐ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి- కంభం రూరల్

కంభంలో నూతనంగా నిర్మించిన పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఎస్‌పి మల్లికగర్గ్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాంబాబు మాట్లాడుతూ పోలీస్ స్టేషనుకు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించకుండా వారి సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలోని నడిబొడ్డులోని చౌక్ సెంటర్లో నిర్మించిన సర్కిల్ కార్యాలయం ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. కార్యాలయ నిర్మాణానికి సహకరించిన వెలిగొండ ప్రాజెక్టు కాంట్రాక్టర్, దాతలకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్‌పి వీర రాఘవరెడ్డి, కంభం సిఐ రాజేష్ , గిద్దలూరు సిఐ ఫిరోజ్ , మార్కాపురం సిఐ భీమా నాయక్, కంభం ఎస్ఐ నాగమల్లేశ్వరరావు , బేస్తవారిపేట ఎస్ఐ మాధవరావు , అర్ధవీడు ఎస్ఐ నాయక్ , వైసిపి నాయకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మొహిద్దీన్‌కు అభినందనలు

ప్రజాశక్తి-పిట్టలవాని పాలెం

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని గౌతమ బుద్ధ యూనివర్సిటీలో ఈనెల 25 నుంచి వచ్చే 3 వరకూ ఖేలో ఇండియా క్రీడలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు పోటీలకు బాపట్ల జిల్లా, ఛందోలు గ్రామానికి మోహిద్దీన్ టెక్నికల్ ఆఫీసల్‌గా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా మోహిద్దీన్‌కు గ్రామస్తులు, స్నేహితులు మోహిద్దీన్‌కు అభినందనలు తెలిపారు.

పోలీస్ శాఖపై నమ్మకం పెంచేలా సేవలు

- ఎస్పీ మల్లికగర్గ్
- కంభం పోలీస్ సర్కిల్ కార్యాలయం తనిఖీ

పోలీసు అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ మల్లికగర్గ్

ప్రజాశక్తి-కంభం రూరల్

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెంపొందించేలా ఉత్తమ సేవలు అందించాలని ఎస్పి మల్లికగర్గ్ అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా కంభం పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని ఎస్పీ మల్లికగర్గ్ బుధవారం తనిఖీ చేశారు. సర్కిల్ పరిధిలో నమోదైన మర్డర్, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ మరియు ఇతర గ్రేవ్ కేసులను సమీక్షించారు. సర్కిల్ పరిధిలోని పోలీసు స్టేషన్లకు సంబంధించి పెండింగ్ గ్రేవ్ కేసులను, క్రైమ్ రికార్డ్స్ ను, కేసు డైరీలు మరియు రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రేవ్ కేసుల యొక్క నమోదు, పురోగతి, దర్యాప్తు తీరు మొదలగు అంశాలను గూర్చి ఆరా తీసి సదరు కేసుల పరిష్కారానికి దోహద పడే దర్యాప్తు విధానాలపై పోలీసులకు పలు సూచనలు తెలియచేసారు. సర్కిల్ పరిధిలో నేర,శాంతి భద్రతల పరిస్థితులు మరియు అసాంఘిక కార్యకలాపాల గురించి, ఎక్కువగా జరిగే నేరాలపై అధికారులను ఎస్పి ఆరా తీశారు. దర్యాప్తులో ఉన్న కేసులలో వత్తి నైపుణ్యతతో శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తు చేస్తూ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితులను అరెస్ట్ చేయాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని ఆదేశించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పెండింగ్ కేసులను త్వరగా పూర్తిచేయాలని, గ్రేవ్ యుఐ కేసుల్ని తగ్గించాలని సి.ఐ రాజేష్ కుమార్‌ను ఆదేశించారు. స్టేషన్‌లో ప్రతి ఒక్క రిజిస్టర్ ను సక్రమంగా నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు.

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇంకా మెరుగైన చర్యలు చేపట్టాలని, 'స్పందన' ఫిర్యాదులపై తక్షణం స్పందించి నిర్ణీతగడువులోగా వాటిని పరిష్కరించాలన్నారు. సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లలో డయల్ 112 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్‌ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేటట్లు చూడాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని ఎస్పీ సూచించారు.

విధి నిర్వహణలో రోల్ క్లారిటీతో సమర్ధవంతంగా పని చేయాలని, వత్తి నైపుణ్యం పెంచుకోవాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పాటిస్తూ, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలన్నారు. అనంతరం సర్కిల్ ఆఫీస్ ఆవరణలో ఎస్పీ మొక్కను నాటి సిబ్బంది అందరూ పరిసరాలు పరిశుభ్రంగా, పచ్చదనంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కాపురం డీఎస్పీ వీర రాఘవ రెడ్డి, కంభం సిఐ రాజేష్, సర్కిల్ ఎస్సైలు, నాగమల్లేశ్వరరావు, వెంకటేశ్వర్లు నాయక్, మాధవరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పశువైద్యశాలను తనిఖీ చేస్తున్న జేడీ బేబీరాణి

పశు వైద్యశాల తనిఖీ

ప్రజాశక్తి-దరిశి

కృత్రిమ గర్భధారణ ఆవుదూడల పెంపకంపై పశు పోషకులకు సలహాలు సూచనలు చేయాలని జిల్లా పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ కె.బేబీరాణి అన్నారు. బుధవారం స్థానిక పశువైద్యశాలతో పాటు తాళ్లూరు, ముండ్లమూరులోని పశువైద్యశాలను ఆమె తనిఖీ చేశారు. వేసవిలో పశుపోషకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఎడిఎ పురుషోత్తమరాజు, వైద్యాధికారులు బవసయ్య, రాంబాబు, విజయలక్ష్మి, నాగమణి, సిబ్బంది పాల్గొన్నారు.

స్వల్పంగా పెరిగిన పొగాకు ధర

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక కొండపి రోడ్డులోని పొగాకు బోర్డులో కొనుగోళ్ల ప్రారంభమైన రెండు నెలల తర్వాత పొగాకు ధర స్వల్పంగా పెరిగింది. బుధవారం మండలంలోని కారుమంచి గ్రామానికి చెందిన రైతులు 847 బేళ్ళను బోర్డుకి తేగా వాటిలో 815 బేళ్లను వ్యాపారులు కొనుగోలు చేశారు. అయితే గత రెండు నెలల కాలంలో ఎన్నడూ అర్ధ రూపాయి పెరగని కిలో పొగాకు ధర బుధవారం మాత్రం గ్రేడ్ వన్ రకం పొగాకు 1 రూపాయి, గ్రేడ్ ఫోర్ రకం పొగాకుకు 5 రూపాయలు పెరగడంతో రైతులకు కొంత ఊరట లభించినట్లయింది. బుధవారం జరిగిన వేలంలో అత్యధిక ధర రూ.201 పలకగా అత్యల్ప ధర రూ.165గా నమోదయినట్లు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం వ్యాపారులు అధికంగా పాల్గొనడంతోనే ధర స్వల్పంగా పెరిగిందని అంటున్నారు.